ఈనాడు
కర్నూలు
ఆదివారం 13 సెప్టెంబరు 2009 16 పేజీలు

# అరణ్యవాసం

న్యూస్‌టుడే - కర్నూలు



పావురాల గుట్ట వద్ద డీఐజీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోని సీఐడీ బృందం పరిశీలన



వైఎస్. జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ బయలుదేరిన గ్రామస్థులు

నల్లమల కీకారణ్యమది. కాకులు దూరని కారడవి.. చీమలు దూరని చిట్టడవి అన్న పదాలకు ప్రత్యక్ష తార్కాణం. నల్లమల పరిధిలో ఉన్న ఈ ప్రాంతం పులుల రక్షణ ప్రాంతంగా గుర్తింపు పొందింది. పులులు, ఎలుగుబంట్లు తిరిగే ఈ ప్రాంతంలో ప్రస్తుతం అభిమాన సంద్రం ఉప్పొంగుతోంది. ముఖ్యుల(వీవీఐపీ) తాకిడి పెరుగుతోంది. క్రూరమృగాలు పారిపోతుండగా అభిమాన సేన కోసం వచ్చే వారి సంఖ్య ఏరోజుకారోజు పెరుగుతోంది. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి దుర్మరణం పాలైన పావురాలగుట్టకు సందర్శకుల తాకిడి పెరగడంతో నల్లమల జనసంద్రమవుతోంది. హెలీకాప్టర్ ప్రమాదంలో తుదిశ్వాస విడిచిన వై.ఎస్. అంతరాత్మ నల్లమలలోనే ఉందన్నది అభిమానుల ప్రగాఢ విశ్వాసం. ఇందులో భాగంగా జిల్లా నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి ప్రమాదస్థలాన్ని సందర్శించే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ దుర్ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం పలు సంస్థలకు అవకాశం కల్పించింది. హెలీకాప్టర్ సాంకేతిక లోపాలపై దర్యాప్తునకు డీజీసీఏ బృందం రంగంలోకి దిగింది. నిర్లక్ష్యం తాలూకు వివరాల కోసం బాధ్యులను గుర్తించి కేసు నమోదు చేయడానికి దర్యాప్తును సీఐడీకి అప్పగించారు. ఒక్కొక్క దర్యాప్తు బృందాలు రోజుకో విధంగా ఈ ప్రాంతానికి చేరుకుంటున్నాయి. వై.ఎస్. తుదిశ్వాస విడిచిన ప్రాంతాన్ని ఒకసారైనా చూడాలన్న ఉద్దేశంతో అక్కడికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రస్థాయి మంత్రులు, అధికారుల బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించింది. అక్కడికి వచ్చే

(మిగతా 6వపేజీలో)